అక్షర విజేత
రిపోర్టర్లు కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
కావలెను
న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :86 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ ఆదివారం 04 జనవరి 2026




## "అభివృద్ధి పనులు ప్రారంభం కావాలంటే
# దేవుని దయ ఉండాలి.

### -కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న పవన్ కల్యాణ్

### విద్యుత్ ప్రమాదం నుంచి తనను కొండగట్టు అంజన్నే కాపాడారన్న పవన్

### ధర్మశాల, దీక్ష విరమణ మండపానికి భూమి పూజ

### దైవ కార్యానికి మంచి మనసుతో చంద్రబాబు ఆమోదం తెలిపారని వెల్లడి

జగిత్యాల

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈరోజు జగిత్యాల జిల్లాలోని ప్రఖ్యాత ఆధ్యాత్మిక క్షేత్రం కొండగట్టు అంజనేయ స్వామివారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ పర్యటనలో ఆయన ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు వేదమంత్రోచ్ఛారణలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ధర్మశాల, దీక్ష విరమణ మండపానికి పవన్ భూమి పూజ నిర్వహించారు. ఈ నిర్మాణానికి మొత్తం రూ.35.19 కోట్ల వ్యయం అవుతుంది. ఈ మొత్తాన్ని టీటీడీ భరిస్తోంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మీడియాతో మాట్లాడుతూ, గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి తనను కొండగట్టు అంజన్నే కాపాడారని గుర్తుచేశారు. "అభివృద్ధి పనులు ప్రారంభం కావాలంటే దేవుని దయ ఉండాలి. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదంలో ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆలోచిస్తే ఆశ్చర్యంగా ఉంటుంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు" అని భావోద్వేగంగా తెలిపారు. కొండగట్టు ఆలయంలో వసతులు కల్పించాలనే విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. దీనికి సంబంధించి టీటీడీ బోర్డు సభ్యులు మహేందర్ రెడ్డి, ఆనంద్ సాయి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమష్టిగా నిర్ణయం తీసుకుని, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ముఖ్యమంత్రి మంచి మనసుతో దైవ కార్యక్రమానికి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. అలాగే, ఆలయ ధర్మశాల నిర్మాణం టీటీడీ, తెలంగాణ నేతల సమష్టి కృషితోనే ముందుకు వెళ్ళడం సాధ్యమవుతుందని అన్నారు. భక్తుల బలమైన సంకల్పం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. పర్యటన సందర్భంగా బృందావనం రిసార్ట్‌లో స్థానిక సర్పంచ్‌లు, జనసేన కార్యకర్తలతో కూడా ఆయన సమావేశమయ్యారు.



## రెండేళ్లుగా కేసీఆర్ సభకు రాకపోవడం విచారకరం

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నదీ జలాల గురించి మాట్లాడితే, ఆయన సభకు వచ్చి రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు ఇస్తారని భావించానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నదీ జలాలపై కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చకు పెట్టామని, కానీ ఆయన మాత్రం సభకు రాలేదని అన్నారు. శాసనసభలో 'నీళు – నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. కృష్ణా నది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు అన్యాయం జరిగిందని తెలిపారు. అందుకే అనుభవం కలిగిన నాయకుడిగా కేసీఆర్ సభకు వచ్చి సలహాలు, సూచనలు చేస్తారని భావించానని అన్నారు. బయట సభల్లో, కార్యాలయాల్లో మాట్లాడే మాటల కంటే అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవడం విచారకరమని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్ నేతలు అవమానించినా కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకపోతే అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే కేసీఆర్ అని గుర్తుచేశారు. కానీ ఆయనకు చట్టసభలంటే చిన్నచూపు అని విమర్శించారు

## వ్యక్తిగత దూషణలు, అర్థంలేని ఆరోపణలు
# చేయడం దురదృష్టకరం



రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యక్తిగత దూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రధానిపై ఆయన చేసిన వ్యాఖ్యలు హేయమైనవని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు శ్రమిస్తూ, అంతర్జాతీయస్థాయిలో భారతదేశ గౌరవాన్ని పెంచుతున్న నాయకుడు మోదీ అని కొనియాడారు. అలాంటి ప్రధానిపై కూనంనేని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ దివాలాకోరుతనాన్ని బయటపెట్టాయని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కూనంనేని వంటి వారు చేస్తున్న వ్యాఖ్యలతో ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీపై కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్ రెడ్డి సభాపతిని కోరారు. కాగా, కూనంనేని సాంబశివరావు శాసనసభలో మాట్లాడుతూ, మోదీ మైండ్‌ను టెస్ట్ చేయించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు

## భోగాపురం విమానాశ్రయం ఘనత జగన్‌దే

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సంబంధించిన ఘనత పూర్తిగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ దేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కలను నిజం చేసిన నాయకుడు జగన్ అని కొనియాడారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ కోసం అవసరమైన భూ సమీకరణ, భూ వివాదాల పరిష్కారం అన్నీ జగన్ హయాంలోనే జరిగాయని అమర్నాథ్ గుర్తుచేశారు. భూములు ఇచ్చిన రైతులు, బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో దాదాపు రూ.1,100 కోట్ల భారీ పరిహారాన్ని జగన్ ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇది గత ప్రభుత్వాలు చేయలేని పని అని వ్యాఖ్యానించారు. 2023 మే 3వ తేదీన భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు జగన్ శంకుస్థాపన చేశారని, 2025 డిసెంబర్ నాటికి తొలి విమానం ల్యాండ్ అయ్యేలా జీఎంఆర్ సంస్థకు స్పష్టమైన టార్గెట్ ఇచ్చారని తెలిపారు. అదే ప్రణాళికలో భాగంగానే ఇప్పుడు తొలి ఫ్లైట్ ల్యాండింగ్‌కు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అయితే ఎన్నికల ముందు ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టేందుకు 2019 ఫిబ్రవరి 14న చంద్రబాబు హడావిడిగా శంకుస్థాపన చేశారని అమర్నాథ్ ఆరోపించారు. మొత్తం 2,700 ఎకరాలు అవసరమైతే, చంద్రబాబు హయాంలో 250 ఎకరాలు కూడా సేకరించలేదని తీవ్ర విమర్శలు చేశారు. జగన్ చేసిన కష్టాన్ని, ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలితాన్ని తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని అమర్నాథ్ మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనికి అసలు శిల్పి జగనేనని చెప్పారు.



## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇది
# ఘనమైన ఆరంభం:

### - పెట్టుబడుల ఆకర్షణలో దేశంలోనే ఏపీకి అగ్రస్థానం-బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో వెల్లడైన గణాంకాలు

### -దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి

పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్–డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (జవీ×జు) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. "ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుంది" అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక ప్రకారం, ఈ తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్ తర్వాత ఒడిశా (13.1 శాతం), మహారాష్ట్ర (12.8 శాతం) రాష్ట్రాలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ మూడు రాష్ట్రాలు కలిపి దేశంలోని మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో 51.2 శాతం



వాటాను ఆకర్షించడం గమనార్హం



## చిలకలూరిపేట రూరల్ పరిధిలో భార్య హత్య భర్త అరెస్ట్.

వేలూరు అక్షర విజేత చిలకలూరిపేట మండల పరిధిలోని వేలూరు గ్రామంలో గృహహింసా నేపథ్యంలో చోటుచేసుకున్న మహిళ హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళితే, గత డిసెంబర్29-2025వ తేదీ అర్ధరాత్రి సుమారు 1 గంట సమయంలో అల్లాడి పుష్ప (భార్య) తనఇంటిలో నిద్రిస్తుండగా, భర్త సల్మాన్ రాజు అనుమానంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకొని ఇంటిలో ఉన్న రోకలి బండతో భార్యపై తీవ్రంగా దాడి చేశాడు. ఈ దాడిలో పుష్పకు తలపై తీవ్ర గాయాలు కాగా, స్థానికులు ఆమెను చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ డిసెంబర్ 30-2025 న పుష్పమరణించింది.ఈ సంఘటనపై బాధితురాలి తల్లి మంచాల సారమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకుచిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, గమనించిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ముద్దాయిని గుర్తించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట రూరల్ సి.ఐ. బి. సుబ్బానాయుడు నాయకత్వంలో పోలీసులు నిందితుడైన అల్లాడి సల్మాన్ రాజు (గ్రా/గ్రా పోలయ్య) ను జనవరి032026) అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## పక్షవాతంతో బాధపడుతున్న కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన పాస్టర్ ప్రసన్న బాబు.



చిలకలూరిపేట అక్షర విజేత నూతన సంవత్సరం మరియు జన్మదినాన్ని పురస్కరించుకొని యేసుతో సహవాసం గ్రూపు సభ్యురాలు జ్యోతి ఆర్థిక సహకారంతో పట్టణంలోని విశ్వనాథ థియేటర్ సమీపంలోని వడ్డెర కాలనీలో పక్షవాతంతో బాధపడుతున్నా వెంకటేశ్వర్లు కుటుంబానికి 25 కేజీల బియ్యం, 28 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వెంకటేశ్వర్లు కుమారుడు కూడా దీర్ఘకాలికంగా మొలల వ్యాధితో బాధపడుతూ ఏ పని చేయలేని పరిస్థితిలో ఉండటం చాలా బాధాకరమని భాను ప్రసాద్ అన్నారు. పేదవాళ్లకు, వ్యాధిగ్రస్తులకు, తమ వంతు సేవలు చేసే విధంగా ప్రోత్సహిస్తున్న జాన్ వెస్లీ మరియు స్థానిక పాస్టర్ ప్రసన్న బాబును, వారి సేవలను అభినందించారు.

## "గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట"



చిలకలూరిపేట అక్షర విజేత శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులు"గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట" కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 33 వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మద్దిబోయిన శివ , 8 వ క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా కరీముల్లా , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు యూనిట్ ఇంచార్జ్ ఇనగంటి జగదీష్ , వడితే అంజి నాయిక్ , పట్టణ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ముస్తఫా గారు, శిఖ నాగరాజు , 33 వార్డు పార్టీ అధ్యక్షులు ముకిరి సతీష్ ప్రధాన కార్యదర్శి కోడేపాటి రమేష్ దామర్ల చిరంజీవి , దాసరి సురేష్ , బండారు హాన్స్ ముకిరి వీరేష్ బండారు నాగరాజు , రాజవరపు రమేష్ , రవి అనలదాసు తులసమ్మ , గొర్రెపాటి సుహాసినీ పిల్లి ధనలక్ష్మి , కొణతం దేవి బండారు మరియమ్మ , శ్రీకాంత్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.





## నందవరంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతకు ఎంఏ లెవెన్ జట్టుకు బహుమతులు అందిస్తున్నబిజెపి కార్యాలయం నందు దేశాయి నెట్వర్క్ అధినేత గురురాజు దేశాయ్





అక్షర విజేత ఎమ్మిగనూరు:క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మిగనూరు అసెంబ్లి నందవరం మండలకేంద్రం ఎస్సీ కాలనీ లో నిర్వహించిన జిల్ల స్థాయి క్రికెట్ టవర్నమెంట్ ఫైనల్లో గెలిచిన యం ఏ 11 జట్టు సారధి అస్లాం తన టీమ్ తో దేశాయ్ నెట్వర్క్ మరియు బిజెపి నేత గురురాజ్ దేశాయ్ తొ గెలిచిన కప్ తో సంబరాలు చేసుకొన్నారు.ఈ సందర్బంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుచూ ఇలాగే మంచిగా క్రీడలలో రాణించి బవిష్యత్తులో కూడ మన గ్రామము యెక్క పేరును నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్ ఎల్ సి కాలవ చైర్మన్ రామన్న గౌడు, బిజెపి నాయకులు కె శివ, మైనారిటి నాయకులు, అబ్దుల్, గని, కోటమీద చాకలి హనుమన్న, తలమారి నాగరాజు, సొషల్ మీడియ కన్వినర్ దండు వీరేశ,వైస్ కెప్టెన్ ఉబాలి షేక్షవలి, ఫిలిడర్స్ ఫయాజ్, అమిర్, నసీర్, సికిందర్, ఆలీ, మోదీన్, మొహమ్మద్, మాలిక్, మహబూబ్ పాల్గొన్నారు.

## కున్నూరు గ్రామంలో ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బివి జై నాగేశ్వర్ రెడ్డి



అక్షర విజేత ఎమ్మిగనూరు: రైతుల పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసినా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి.వైసీపీ హయాంలో జగన్ బొమ్మతో భూమి హక్కు పత్రాలు, సర్వే రాళ్ళు ఉండటం, రీ సర్వే కూడా తప్పుల తడకగా ఉండటంతో రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కూటమి అధికారంలోకి వస్తే రీ సర్వే తప్పులను సరిదిద్ది ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను ఇస్తామన్న చంద్రబాబు హామీని ఇప్పుడు నెరవేరుస్తూ పాసుపుస్తకాలను ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. అలాగే రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసీల్దారు, అధికారులు ఏఎంసీ చైర్మన్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, మండల నాయకులు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల సమావేశంలో సోమరాజు మాస్టర్ కి సంతాపం తెలిపారు



ప్రత్తిపాడు ప్రతినిధి, అక్షర విజేత :పట్టణంలోని స్థానిక విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నెలవారి సమావేశం వాసా పుల్లయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల మృతి చెందిన ఉద్దగిరి సోమరాజు మాస్టారి చిత్రపటానికి వి.ఆస్మాండ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం పలువురు విశ్రాంతి ఉద్యోగులు మాట్లాడుతూ సోమరాజు మాస్టర్ తో ఉన్నఅనుబంధాలను,అనుభవాలను, ఆయన చేసిన సేవలను, విశ్రాంత ఉద్యోగులకు ఆయన అందించిన సహకారాన్ని మరువలేనివని కొనియాడారు.అలాగే కార్యదర్శి ఏబీవీ ప్రసాద్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు కొంతమందికి లైఫ్ సర్టిఫికెట్స్ చేయడమైనది.మిగిలిన వారు ఈనెల 5వ తేదీ నుండి ఫిబ్రవరి నెలాఖరు వరకు ఉచితంగా విశ్రాంతి ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికెట్ చేయబడునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి విశ్వనాథ్,బి సాల్మన్ రాజ్,జహురుద్దీన్,సజ్జ సత్యనారాయణ,కే అప్పలస్వామి, విల్సన్ బాబు,ఆయుబ్,పి. స్వర్ణకుమారి,పేకల భారతి,సిహెచ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసినఅందజేసినతెలుగు యువత నాయకులు నన్నపనేని టరీష్ మరియు వారి మిత్ర బృందం





చిలకలూరిపేట అక్షర విజేత గుంటూరు జిల్లా తాడేపల్లి లోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో జరిగిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి మిత్రులతో హాజరై కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసినతెలుగు యువత నాయకులు నన్నపనేని టరీష్ మరియు వారి మిత్ర బృందం

## మాలపల్లి ఆంజనేయ స్వామి గుడి గోపురానికి రూ లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన మాలపల్లి సత్యనారాయణ రెడ్డి రఘువేనమ్మ దంపతులు



అక్షర విజేత మంత్రాలయం:మంత్రాలయం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి గుడి గోపురానికి అదే గ్రామానికి చెందిన పెద్దలు సత్యనారాయణ రెడ్డి, రాఘువేనమ్మ దంపతులు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గ్రామ ప్రజలు కోరిక మేరకు నిర్మాణ పనులు గుడి గోపురానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు ఉన్నారు.

## పశ్చిమ ప్రాంత మహిళ సాధికారత ఆదోని జిల్లాతోనే 26వ రోజు కొనసాగిన రిలే దీక్షలు



అక్షర విజేత ఎమ్మిగనూరు: ఎమ్మిగనూరు లోనే వైఎస్ఆర్ సర్కిల్లో ఆదోని జిల్లా సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి దీక్షకు సంఘీభావంగా మాల మహానాడు మహిళా నాయకులు శాంతమ్మ పార్వతమ్మ లక్ష్మమ్మ ఉరుకుందమ్మా లక్ష్మి సావిత్రి దీక్షలో కూర్చోవడం జరిగింది ఈ సందర్భంగా వారు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన అనంతరం దీక్షను కొనసాగించడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కరువు వలసలకు విలువైన పశ్చిమ ప్రాంత మహిళ అభివృద్ధి సాధికారత జరగాలంటే అది కేవలం ఆదోని జిల్లా తోనే సాధ్యం అని వారు ఉద్ఘటించారు ఆదోని జిల్లా ఈ ఏర్పడితేనే మహిళల అక్షరాస్యత శాతం పెరిగి బాల్యవివాహాలు సైతం తగ్గి ముఖ్యంగా గ్రామీణ మహిళలకు సుగ్గి భారం తగ్గుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు కనుక కూటమి ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదోనిని జిల్లా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గణేష్ ఉదయ్ ఖాజా కృష్ణ అఫ్రిది రఘు బతకన్నా సత్యన్నా ప్రసాద్ సత్యనారాయణ రెడ్డి ఇతర జేఏసీ నాయకులు పాల్గొన్నారు

## రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టు సదస్సు జయప్రదం చేయాలి

**-అఖిలభారత యువజన సమైక్య సమితి ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల**



అక్షర విజేత మంత్రాలయం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత జయంతి ని పురస్కరించుకొని ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జరిగే శత జయంతి వేడుకల సందర్భంగా ఈనెల 5వ తేదీన కర్నూలు నగరం సి ఆర్ భవన్ లో రాయలసీమ జిల్లాల యంగ్ కమ్యూనిస్టు సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సు కరపత్రాలను మంత్రాలయం మండల కేంద్రంలో అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల సమితి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలం నుండి నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## జాతీయ స్కూల్ గేమ్స్ నెట్ బాల్ పోటీలకు ఏఎంజీ విద్యార్థి ఎంపిక..




చిలకలూరిపేట అక్షర విజేత చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక ఏఎంజీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చొప్పరపు శ్రీ మణికంఠ ఈ నెల జనవరి 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాజస్థాన్ లోని బల్మార్లో జరగబోయే జాతీయ స్కూల్ గేమ్స్ అండర్ 17 నెట్ బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొనబోవుచున్నాడు. ఈ క్రీడాకారుడు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని పడమట జిల్లా పరిషత్ హై స్కూల్ లో డిసెంబర్ 8వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 17 నెట్ బాల్ పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరుపున పాల్గొని విశేష క్రీడా ప్రతిభను కనపరిచి జాతీయ స్కూల్ గేమ్స్ పోటీలకు ఎంపికైనాడు. ఈ క్రీడాకారుడిని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ డైరెక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి, ఏఎంజీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కృపాదానం,పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సురేష్ మరియు పద్మావతి, గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి గోపి మరియు శిరీష, బాపట్ల జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి బుజ్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు కరిముల్లా చౌదరి, పల్నాడు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఖాదర్ మస్తాన్ మరియు స్వర్ణ రాజు, గుంటూరు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొండయ్య మరియు యార్లగడ్డ శ్రీనివాసరావు, చిలకలూరిపేట జోన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్. ఖాసీం బుడే మరియు మధు, ఏఎంజీ వ్యాయామ ఉపాధ్యాయులు రాజు మరియు రాజేష్ , స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు శ్రీ మణికంఠ ను అభినందించారు.

విజేత

ఆదివారం 04 జనవరి 2026

# నవ్యాంధ్ర ప్రదేశ్ ను పెట్టుబడుల ప్రదేశ్ గా మార్చిన ఘనులు చంద్రబాబు, లోకేశ్ : ప్రత్తిపాటి

**- నాడు రాష్ట్రం నుంచి పరిశ్రమలు, పెట్టుబడిదారులు పలాయనబాట పడితే... నేడు పరుగున వచ్చేందుకు పోటీ పడుతుండటం, ప్రగతిసాధకుడైన చంద్రబాబునాయుడి పాలనా దక్షతకు నిదర్శనం : ప్రత్తిపాటిలి ప్రపంచం మెచ్చే చంద్రబాబు పాలనా సంస్కరణల్ని స్వాగతిస్తేనే రాష్ట్రంలో జగన్ కు.. వైసీపికి మనుగడ : ప్రత్తిపాటి"**

చిలకలూరిపేట అక్షర విజేత నవ్యాంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల ప్రదేశ్ గా, సన్ రైజ్ స్టేట్ ను ఇన్వెస్ట్మెంట్స్, ఎంప్లాయ్ మెంట్ కు కేరాఫ్ గా మార్చిన ఘనత చంద్రబాబు, లోకేశ్ లదే. వారు ఇరువురి నిర్విరామ కృషి వల్లే ఏఐ టెక్నాలజీ, క్వాంటమ్ ఆవిష్కరణలతో పాటు, ఐటీ ఇతర రంగాల దేశియ పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ దేశంలో మేటిగా నిలిచింది. 9 నెలల్లో (2025 ఏప్రియల్ –డిసెంబర్) 25.3శాతం పెట్టుబడుల వాటా..జాతీయ పారిశ్రామిక అధ్యాయానికే గొప్ప మైలురాయని చెప్పొచ్చు. కేవలం 18 నెలల్లో రాష్ట్రానికి 25 లక్షల కోట్ల పెట్టుబడులు, 26 లక్షల ఉద్యోగావకాశాలు రావడం విజనరీ నాయకుడి వినూత్న పాలనా సంస్కరణల ప్రతిఫలమే అనడం అతిశయోక్తి కాదు. కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన పారిశ్రామిక విధానాలు, 25 ప్రధాన పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో సిస్టమ్, ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్సులు ప్రపంచ పారిశ్రామిక వేత్తల దృష్టిని ఏపీవైపు మళ్లేలా చేశాయి. నాడు రాష్ట్రం నుంచి పరిశ్రమలు, పెట్టుబడిదారులు పలాయనబాట పడితే... నేడు పరుగున వచ్చేందుకు పోటీ పడుతుండటం, ప్రగతిసాధకుడైన చంద్రబాబునాయుడి పాలనా దక్షతకు నిదర్శనం నాడు బెదిరింపులు, కక్షసాధింపులు.. నేడు మనసుదోచే పాలసీలు.. సత్వర అనుమతులు ..పన్నురాయితీలువైసీపీ పాలనలో పారిశ్రామికవేత్తలకు బెదిరింపులు.. కక్షసాధింపులు..కమీషన్ల వేధింపులు ఎదురైతే, కూటమి ప్రభుత్వంలో పన్నురాయితీలు, మనసుదోచే



పాలసీలు, ఫాస్ట్ ట్రాక్ క్లియరెన్సులు వారిని ఏపీకి వెళ్లే దిశగా ప్రోత్సహిస్తున్నాయి.వచ్చిన ప్రతి పెట్టుబడికి కార్యరూపమిచ్చే దిశగా మంత్రి లోకేశ్ ప్రణాళికాబద్ధంగా పట్టుదలతో పనిచేస్తున్నారు. పెట్టుబడుల ఒప్పందం ఖరారైంది మొదలు తక్కువ ధరకే భూ కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటిపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టి, పారిశ్రామిక వేత్తల మనసు చూరగొంటున్నారు. ప్రభుత్వ పనితీరుతో అనతికాలంలోనే విశాఖ నగరం, డేటా..ఏఐ హబ్ గా, అమరావతి క్వాంటమ్ సిటీగా మారడం తథ్యం.. దాంతో సన్ రైజ్ స్టేట్ రూపురేఖలతో పాటు, ఇంటికో పారిశ్రామికవేత్త అన్న పాలకుల లక్ష్యం నెరవేరే సమయం దగ్గరలోనే ఉంది. రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడటమే తమ జన్మహక్కుగా భావిస్తూ ప్రతి అభివృద్ధికి కొర్రీలు, కుట్రలు, కోర్టుల్లో కేసులేయిస్తున్న జగన్.. వైసీపీ నేతలు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించాలి, ఊరందరిదీ ఒకదారి అయితే.. ఉలిపికట్టెది మరోదారి అన్నతీరుగా కాకుండా.. ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తున్న చంద్రబాబు పాలనా సంస్కరణల్ని జగన్ అండ్ కో మనస్ఫూర్తిగా స్వాగతించాలి. అప్పుడే జగన్ కు, వైసీపీకి రాష్ట్రంలో, రాజకీయాల్లో మనుగడ." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు

# కె వి పి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**-జయంతి వేడుకల్లో పాల్గొన్న కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిమ్మన్న. సుమల రాజు.రాము**

అక్షర విజేత ఎమ్మిగనూరు: కెవిపిఎస్ ఆఫీసు నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కె వి పి ఎస్.మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న ఉపాధ్యక్షులు సుమాల రాజు ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి రాము మాట్లాడుతూ.భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి (జనవరి 3) సందర్భంగా ఆమెకు నివాళు లర్పిస్తూ.నేడు జనవరి 3, భారతదేశ చరిత్రలో ఒక మైలురాయి. స్త్రీల విద్యా హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే పుట్టినరోజు. ఒకనాడు చదువు అంటే కేవలం పురుషులకే పరిమితం అనుకున్న రోజుల్లో, మహిళల కోసం బడి తెరిచి, అక్షరాయుధాన్ని అందించిన ధీశాలి ఆమె.జననం మరియు తొలి జీవితంసావిత్రిబాయి పూలే 1831, జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నైగావ్ గ్రామంలో జన్మించారు. తొమ్మిదేళ్ల చిన్న వయసులోనే ఆమెకు జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది. అప్పట్లో ఆమెకు అక్షర జ్ఞానం లేదు, కానీ తన భర్త ప్రోత్సాహంతో ఇంట్లోనే చదువు నేర్చుకున్నారు. అహ్మద్ నగర్ మరియు పూణేలో ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి, దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారు.విద్యా విప్లవం - మొదటి పాఠశాల1848, జనవరి 1న పూణేలోని 'భీడే వాడా'లో జ్యోతిరావు పూలేతో కలిసి సావిత్రిబాయి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. అగ్రవర్ణాల వారు, సమాజంలోని ఛాందసవాదులు ఆమెను తీవ్రంగా వ్యతిరేకించారు. ఆమె పాఠశాలకు వెళ్లేటప్పుడు ఆమెపై పేడ, రాళ్లు, బురద విసిరేవారు. అయినప్పటికీ ఆమె వెనకడుగు వేయలేదు. బురదతో తడిసిన చీరను మార్చుకోవడానికి తన వెంట మరో చీరను బ్యాగులో తీసుకెళ్లేవారు తప్ప, చదువు చెప్పడం ఆపలేదు.సామాజిక సంస్కరణలుసావిత్రిబాయి కేవలం ఉపాధ్యాయురాలిగానే కాదు, గొప్ప మానవతావాదిగా అనేక సామాజిక పనులు చేపట్టారు: బాలహత్య ప్రతిబంధక గృహ: గర్భిణీ వితంతువులను రక్షించడానికి, శిశుహత్యలను అరికట్టడానికి ఈ ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారు. సత్యశోధక సమాజం: కుల వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం కోసం భర్తతో కలిసి పనిచేశారు. స్త్రీ హక్కులు: బాల్య వివాహాలను వ్యతిరేకించారు, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు. సాహిత్యం: ఆమె రాసిన 'కావ్య పూలే' (1854) ఆధునిక మరాఠీ కవిత్వంలో ఒక అద్భుతమైన



సంకలనం.త్యాగం మరియు వారసత్వం1897లో పూణేలో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు, ఆమె స్వయంగా రోగులకు సేవలందించారు. వ్యాధి సోకిన ఒక బాలుడిని భుజాన మోసుకుంటూ ఆసుపత్రికి చేర్చిన క్రమంలో, ఆమెకు కూడా ఆ వ్యాధి సోకి మార్చి 10, 1897న మరణించారు.నేడు భారతదేశంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే, దానికి పునాది వేసిన వారు సావిత్రిబాయి పూలే. ఆమె జయంతిని పురస్కరించుకుని మనం పొందుతున్న విద్యా ఫలాలను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో కె వి పి ఎస్ నాయకులు సోగునూరు రాముడు గంగన్న భగవంతు ప్రసాదు మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# రైతు క్షేమమే కూటమి ధ్యేయం -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,( అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జగన్ ప్రభుత్వంలో రైతులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆ ఇబ్బందులు అన్నిటిని తొలగించి రైతులకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెంటపాడు మండలం యానాలపల్లిలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రైతుల భూమికి సంబంధించిన పట్టాదారు పుస్తకాలపై తన ఫోటో ముద్రించి రైతులకు మనస్థాపన కలిగించారని అన్నారు. కోట్ల రూపాయలు ప్రజా ధనం వృధా చేసి వ్యక్తిగత ప్రచారం కోసం ప్రయత్నించారని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను అన్నిటినీ నెరవేరుస్తామన ఆయన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో తాను చేసిన పాదయాత్ర సమయంలో గుర్తించిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని అన్నారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమం అభివృద్ధి, కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. ఎక్కడైనా అవినీతి జరిగితే వెంటనే తనకు నేరుగా ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాభివృద్ధికి అంకితభావంతో పని చేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలోనూ రోడ్లు, డ్రైన్లు తాగునీరు తదితర



మౌలిక సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. ఇళ్ల పట్టాలు, పట్టాదారు పాస్ బుక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఈతకోట తాతాజీ, పెంటపాడు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కొల్లా బాబి, పెంటపాడు మండలం ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి,,పాటూరి రాంప్రసాద్ చౌదరి, కూటమి నాయకులు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి కి వ్యతిరేకంగా..విజయవంతంగా త్రీ కే రన్

అక్షర విజేత అరకులోయ. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ పట్టణంలో గంజాయి కి వ్యతిరేకంగా అరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన త్రీ కే రన్ శనివారం విజయవంతం అయ్యింది.పాడేరు డి.ఎస్.పి అభిషేక్ ఆధ్వర్యంలో అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి పర్యవేక్షణలో,ఎస్సై జి గోపాల్ రావు సమక్షంలో జరిగిన త్రీ కే రన్ స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రారంభమై రాజధాని జంక్షన్ వరకు కొనసాగింది.ఈ ర్యాలీలో పోలీసులు ప్రజలు పలు ప్లే కార్డులు ప్రదర్శించి గంజాయిపై ప్రజలను చైతన్యవంతులను చేశారు. గంజాయి వద్దు.బంగారు భవిష్యత్తు ముద్దు అనే నినాదాలతో ర్యాలీలో పాల్గొన్న వారంతా అరకులోయ పట్టణాన్ని హోరెత్తించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి.అభిషేక్ మాట్లాడుతూ గంజాయి పెంపకం,వినియోగం అమ్మకం, వంటి వాటిపై కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని అన్నారు.గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన, వినియోగించిన,పెంపకం సాగించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.గతంలోవలె గంజాయి కేసులకు అత్యంత త్వరగా బెయిలు మంజూరు జరగడం జరగదని,సంవత్సరాల తరబడి జైల్లోనే మగ్గవలసి వస్తుందని ఆయన స్పష్టపరిచారు.గంజాయి వినియోగం అక్రమ రవాణాతో తాత్కాలికంగా లబ్ధి పొందినప్పటికీ భవిష్యత్తులో అనేక నష్టాలు చవిచూడవలసి వస్తుందని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ భవిష్యత్తును సుఖమయం చేసుకోవాలంటే తాము కష్టాన్ని నమ్ముకోవాలని శ్రమతో కూడిన పనికి లభించే ప్రతిఫలం ఎంతో ఆనందం ఇస్తుందని అక్రమ వ్యాపారాలు సంపాదనలు తాత్కాలిక ఆనందాన్ని ఇస్తాయని ఆయన అన్నారు.అల్లూరి జిల్లా పోలీస్ శాఖ



గంజాయి నిర్మూలన కు నిరంతరం పాటు పడుతూనే ఉందని ఆయన స్పష్టపరిచారు. పోలీస్ శాఖ కృషితో 2025 సంవత్సరంలో గంజాయి అక్రమ రవాణా బాగా తగ్గుముఖం పట్టిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆటో కార్మికులు, మోటారూ యూనియన్ నాయకులు,పలు రాజకీయ పక్షాల సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సెస్ చెల్లించండి కమిషనర్ కు వినతి

ప్రత్తిపాడు ప్రతినిధి అక్షర విజేత : తూర్పుగోదావరిజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పాలంకి నాగరాజు శనివారం ఏలేశ్వరం నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్ పి.సూర్యప్రకాష్ ని కలిసి జిల్లా గ్రంథాలయ సంస్థ కు చెల్లించ వలసిన సెస్ బకాయిలు చెల్లించ వలసినదిగా కోరారు.సుమారు 50,00000/- వరకు బకాయిలు ఉన్నాయని వివరించారు.బకాయలలో కనీసం 2500000/- చెల్లించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు.సిబ్బంది జీతాలకు ఇబ్బంది ఉన్నందున త్వరితగతిన సెస్ బకాయిలు చెల్లించ వలసినది గా వినతి పత్రం



సమర్పించారు.దీనిపై కమీషనర్ సానుకూలంగా స్పందించి సిబ్బందితో చర్చించి సెస్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం గ్రంథపాలకుడు కవికొండల సత్యనారాయణ ఆయనతో ఉన్నారు.

# కాణిపాకం బోర్డు ఛైర్మన్‌ను కలిసిన కుప్పం తెలుగు మహిళలు.

రామకుప్పం అక్షరవిజేత :-కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ మణినాయుడును కుప్పం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం నేతలు ఛైర్మన్ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ తెలుగు మహిళలు దృశ్యాలవతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో



కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి అలివేలు శ్రీనివాసులు, కాణిపాకం బోర్డు మెంబర్ వసంతమ్మ ,కడ అడ్వైసింగ్ కమిటీ మెంబర్ సుగుణమ్మ, మహిళా ముఖ్య నేతలు గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రాజముద్రతో రైతులకు భూ పట్టా పంపిణి

-రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం

రామకుప్పం అక్షరవిజేత:- కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమమే రక్షంగా పనిచేస్తుందని పీకే ఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు శనివారం ఆయన రామకుప్పం మండల పరిధిలోని కెంచన బల్ల పంచాయతీలో రైతులకు భూ హక్కు నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన పాస్ పుస్తకాలపై కొందరు వ్యక్తులు తమ ఫోటోలను ముద్రించి రైతుల మనోభావాలను దెబ్బతీశారని ప్రస్తుతం ప్రజల ఆశయాలు కనబడడం గా ఎలాంటి పొరపాటు లేని పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వ ముద్రించి వారికి అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలుపెద్ద ఎత్తున రైతులు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని పూలమాలలతో ఘనంగా నిర్వహించిన బహుజన సేన చిత్తూరు జిల్లా కమిటీ

రామకుప్పం, అక్షర విజేత :- కుప్పం పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ మరియు శాంతిపురం అంబేద్కర్ సర్కిల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి బహుజనసేన చిత్తూరు జిల్లా మరియు కుప్పం నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ మాట్లాడుతూ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో మాయా గాని అనే గ్రామంలో 1831 జనవరి 3 న ఓ చిన్న సన్నకారు రైతు కుటుంబంలో జన్మించారని, సావిత్రిబాయి పూలే కి తన 9వ ఏట 12 ఏళ్ల జ్యోతి రావు పూలే కి ఇచ్చి 1840 లో వివాహం చేసుకున్నారు , జ్యోతిరావు పూలే



ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి,విద్యావంతురాలైనదని,సావిత్రిబాయి పూలే గారు అట్టడుగు వర్గాల మహిళలు చదువులకు మరియు వారి సంపద వంటి సమస్త హక్కులకోసం, దేశంలో అప్పటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా 1848లో మొట్ట మొదటి పాఠశాలను ప్రారంభించారు, స్త్రీలకు విద్య అందించడానికి ఉపాధ్యాయురాలిగా వెళ్తున్న సమయంలో అనేక అవమానాలు ఎదురైనా కూడా పట్టించుకోకుండా స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిందని, అంటరానితనం,కుల నిర్మూలన, కోసం పోరాడిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు,ఈ కార్యక్రమంలొ జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ అధికార ప్రతినిధి వేణు శాంతిపురం మండల అధ్యక్షుడు జై చంద్ర అధికార ప్రతినిధి మంజునాథ్ యూత్ అధ్యక్షుడు శ్రీనాథ్ బాబు బహుజనసేన నాయకులు గోపి తుమ్మసి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# సంఘం నాయుడు మృతి తీరనిలోటు



తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన పెంటపాడు మండలం పరిమళ మాజీ సర్పంచ్ సంఘం నాయుడు వృత్తి తీరని లోటు అని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆయన పరిమళ గ్రామంలో సంఘం నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ, పెంటపాడు మండలం జనసేన అధ్యక్షులు పుల్ల బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, పెంటపాడు ఎంపీపీ వెంకటలక్ష్మి, టిడిపి నాయకులు ఏఎంసి మాజీ ఛైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి, మండల మహిళా అధ్యక్షురాలు సోమలమ్మ ఉన్నారు.

# టీడీపీలో చేరిన 35 ముస్లిం కుటుంబాలు

## -ఆత్మీయ ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

## -అభివృద్ధికి ఆకర్షితులై ఇంటూరికి మద్దతు -ఉలవపాడులో బలం పుంజుకున్న తెలుగుదేశం

ఉలవపాడు, అమరావతి జ్యోతి:ఉలవపాడు మండలం ఉలవపాడు గ్రామానికి చెందిన 35 ముస్లిం కుటుంబాల వారు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే పసుపు కండువాలు కప్పి ఆత్మీయంగా పార్టీలోకి ఆహ్వానించారు .ఉలవపాడు పంచాయతీ 7వ వార్డు సభ్యుడు రఫీ సహా పార్టీలో చేరిన వారంతా మొదటినుంచి వైసీపీకి మద్దతుగా ఉన్నారు. కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న నిరంతర అభివృద్ధికి ఆకర్షితులై తామంతా టిడిపిలో చేరినట్లు వారంతా తెలియజేశారు. ఇకనుంచి ఇంటూరి నాగేశ్వరరావు వెంటే నడుస్తామని, టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా ఆయా కుటుంబాల్లోని



మహిళలంతా కార్యక్రమానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూ లేనంతగా కూటమి ప్రభుత్వంలో పెద్దఎత్తున అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. కొత్తగా కొత్తగా పార్టీలో చేరిన వారందరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని



తెలియజేశారు. ఉలవపాడు గ్రామానికి చెందిన పంచాయతీ వార్డు సభ్యుడు షేక్ రఫీతో పాటు 30 ముస్లిం కుటుంబాలు, ఎద్దు మాల్యాద్రి, జెట్టి కోటిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ బాబు, వెల్డింగ్ ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో దారుణం..

## -ఓ కన్న తల్లి పాపం.. చిన్నారి శిశువుకు శాపం.. ఆసుపత్రి బాత్రూంలో శిశువు మృతదేహం



అక్షర విజేత అరకులోయ.. ఏ కన్నతల్లి పాపమో అప్పుడే జన్మించిన చిన్నారి శిశువుకు శాపంగా పరిణమించింది. బాహ్య ప్రపంచాన్ని చూడకముందే ఆ చిన్నారి మృత్యుముఖం చూసింది.ఇక ఈ దారుణ ఘటనకు సంబంధించినవివరాల్లోకి వెళితే అరకులోయ ఏరియా ఆసుపత్రి బాత్రూంలో ఆసుపత్రి సిబ్బంది నవజాత శిశు మృతదేహాన్ని గుర్తించారు.ఏ కన్నతల్లో తను చేసిన పాపాన్ని కప్పిపుచ్చేందుకు బాత్రూంలోనే శిశువుకు జన్మనిచ్చి ఎవరికీ తెలియ కుండా ఆసుపత్రి నుంచి వెళ్లిపోయినట్లు ఆసుపత్రి వర్గాలు చర్చించుకుంటున్నాయి. శు క్రవారం ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆసుపత్రి సిబ్బంది తక్షణమే ఉన్నతాధికారులకు, అరకులోయ పోలీసులకు సమాచారం అందించారు. ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశు మృతఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆసుపత్రిలో ఉన్న సీసీ కెమెరాలు ఆధారంగా పోలీసులు తమ ధర్యాప్తును వేగవంతం చేశారు. కాగా ఈ ఘటన అరకు ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కదిలించి వేయడమే కాకుండా కన్నీళ్లు కూడా తెప్పించింది

# క్యాలెండర్ ఆవిష్కరణ

కందుకూరు, :ABRSM 2026 క్యాలెండర్ విడుదల చేసిన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ & కరెస్పాండంట్ డాక్టర్ విజయ శ్రీనివాస్, అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ దేశావ్యాప్తంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ సంస్థలలో ఉపాధ్యాయుల కోసం వారి సంక్షేమం కొరకు పని చేసే సంస్థ, ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజీ ల-ాాదీ=ావీ ప్రధానకార్యదర్శి ప్రొఫెసర్ ముప్పా లక్ష్మణ రావు అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ప్రొఫెసర్ ఆషా మాధవి పాల్గొన్నారు.



# ఎస్ ఐ జి.సుబ్బారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్యక్షలు వెలిచర్ల ప్రభాకర్ రావు

ఉలవపాడు, , జనవరి :-03ఉలవపాడు మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ తరుపున ఉలవపాడు మండల ఎస్ ఐ జి. సుబ్బారావు ని కలసి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం శాలువాతో సన్మానించి పూల బొకే అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డీలర్స్ అసోసియేషన్ ఆధ్యక్షలు వెలిచర్ల ప్రభాకరావు, సయ్యద్ షాజహాన్, కోసూరి శ్రీ రాములు, మర్రిబోయిన శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



# గుడ్లూరులో పారిశుద్ధ కార్మికులకు దుప్పట్లు చేతి గ్లౌజులు పంపిణీ



గుడ్లూరు : గుడ్లూరు మండల కేంద్రంలో నేత్రపురి శ్రీరామ సేవక్ అధ్యక్షతన సనాతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధాత యశస్విని జొన్నలగడ్డ సహకారంతో ప్రతిరోజు వేకువజామున చలిని కూడా లెక్కచేయకుండా రోడ్లను శుభ్రం చేస్తూ ఉండే పారిశుద్ధ్య కార్మికులకు సహాయపడాలనే సదుద్దేశంతో రగ్గులను, చేతి గ్లౌజులను పంపిణీ చేయడం జరిగినది. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ఆలోచించి నిరాశ్రయులకు సహాయం చేయాలని సంకల్పంతో సనాతన పౌండేషన్ పనిచేస్తుందని ఇటువంటి కార్యక్రమానికి సహకరించి ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు పోతున్న యశస్విని జొన్నలగడ్డ కి సనాతన ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సనాతన పౌండేషన్ అధ్యక్షులు బొద్దుకూరి. నారాయణరావు, గుడ్లూరు మండల కన్వీనర్, నేత్రపురి శ్రీరామసేవక్ నిర్వాహకులు ఇన్నమూరి ప్రమీల సుధాకర్, మరియు ఎయిర్టెల్ చిన్న, ఇన్నమూరి గరటయ్య, గుడ్లూరు పంచాయతీ కార్యదర్శి నరేష్ , స్కందపురి జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుర్రం ఆదినారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు..






# పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన తహసీల్దార్ బాలకిషోర్




గుడ్లూరు, :ప్రభుత్వ ఆదేశానుసారం జనవరి 2 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు జరుగనున్న పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిమిత్తం, మండలంలోని పలు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ బాలకిషోర్ తెలిపారు. షెడ్యూల్లో తెలిపిన వివరాలు ప్రకారం ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీల వద్ద రెవెన్యూ సదస్సులు జరుగుతాయన్నారు. రొండోరోజు వెంకంపేట గ్రామంలో మొత్తం 372 పాస్ పుస్తకములు వచ్చినవి అందులో అన్ని కరెక్ట్ గా ఉన్నవి, 293 , కొన్ని తప్పులు ఉన్నవి 79, కరెక్ట్ గా ఉన్నవి సంబంధిత రైతులకు పంపిణీ చేసారు.9వ తేదీ వరకు పంచాయతీలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదస్సులు ఉపయోగించుకుని, పాత పట్టాదారు పాసుపుస్తకాలు సదస్సులలో ఇచ్చేసి, కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దారకానిపాడు పిఎసిఎస్ చైర్మన్ నరాల మాలకొండా రెడ్డి, టిడిపి నాయకులు మల్లికార్జున ,ఆర్ ఐ అశోక్ రెడ్డి, విఆర్ఓ జాకిర్, ఏఓ రవికుమార్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు

## ఇంటూరి సందీప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి హరిబాబు



ఉలవపాడు, జనవరి:-03కందుకూరి శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తనయుడు ఇంటూరి సందీప్ కి జన్మదిన శుభాకాంక్షలు ఈ జన్మదిన వేడుకలలో భాగంగా నేడు జరుగు ఉచిత కంటి వైద్య శిబిరన్ని కందుకూరు నియోజకవర్గ చుట్టుప్రక్కల ఉన్న ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ఇంటూరి సందీప్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా ఆత్మకూరు మండలం కుమ్మరపాలెం గ్రామా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి హరిబాబు.

# ఎస్ టి యూ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




కందుకూరు : స్టేట్ టీచర్స్ యూనియన్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మరియు డైరీని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో యూనియన్ కందుకూరు జోన్ కన్వీనర్ గద్దగుంట వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు, సభ్యులు ఎమ్మెల్యేని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ ఎగ్జామ్ నుండి మినహాయించేలా, మరియు సి పి ఎస్ రద్దు చేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ నాయకులు ఎమ్మెల్యేని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, యూనియన్ నాయకులకు సభ్యులకు నూతన సంవత్సర మరియు శుభా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చేతల వెంకటేశ్వర్లు గవిని శివశంకర్, నాయకులు మేకల మోహన్ రావు, పతకమూ కిష్టయ్య, మల్లికార్జునరావు,జాన్ , కొనిజేటి శ్రీనివాసరావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# సందీప్ జన్మదినం సందర్భంగావిద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ప్యాడ్లు పంపిణీ



కందుకూరు, :కందుకూరు పట్టణం సుల్తాన్ మొహిద్దిన్ నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శనివారం వార్డు తెలుగుదేశం నాయకులు వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఇంటూరి సందీప్ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్, పెన్సిల్స్, నోట్ బుక్స్ మరియు స్వీట్స్ పంచడం జరిగింది ఈ సందర్భంగా సందీప్ కి విశేష్ తెలియజేస్తూ కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, వార్డు తెలుగుదేశం అధ్యక్షుడు ఆల్ భాష, ఉత్తమ కార్యకర్త ఎన్ మాల్యాద్రి, మాజీ వార్డ్ అధ్యక్షుడు సుధా, మరియు సత్యం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తనయుడు సందీప్ పుట్టినరోజు సందర్భంగా

# నేడే ఉచిత కంటి వైద్య శిబిరం

కందుకూరు, : కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జనవరి 4వ తేదీ ఆదివారం కందుకూరు పట్టణంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది.కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుంది.ప్రముఖ కంటి హాస్పిటల్ గుంటూరు పెదకాకాని శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో డాక్టర్లు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారు. కంటి ఆపరేషన్లు అవసరమైన వారిని, పెదకాకాని ఆసుపత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్లు చేయిస్తారు.కావున కంటి జబ్బులతో బాధపడేవారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరుతున్నారు.

# అమ్మ న్యూస్ నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, :అమ్మ న్యూస్ యూట్యూబ్ ఛానల్ కు సంబంధించిన (2026) నూతన సంవత్సర క్యాలండర్ ను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు.యూట్యూబ్ లో క్షణాల్లో వార్తలను ప్రజలకి చేరవేస్తూ..నిష్పక్ష పాతంగా,నిజం నిర్భయంగా తన వంతు బాధ్యతతో సోషల్ మీడియా లో గుర్తింపు పొందిన అమ్మ న్యూస్ యూట్యూబ్ ఛానెల్ ను,అలాగే ఛానెల్ నిర్వాహకులు ప్రభాకర్ ను అభినందించారు.కార్యక్రమంలో మీడియా మిత్రులు నాగరాజు,రాము, ఆనంద్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.